పెన్ పవర్
తెలంగాణ రౌండప్
ఆదివారం 4 మే 2025 పేజీలు 8

# ప్రకృతికి రక్షకులు గిరిజనులే గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**హైదరాబాద్ పెన్ పవర్:** గిరిజనులు ప్రకృతికి అసలైన రక్షకులని, వారి జీవితాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. ఆకులతో ప్లేట్లు, కప్పులను తయారుచేసే యంత్రాలను గిరిజన గ్రామాలకు తీసుకువెళ్లే వాహనాల్ని శనివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జెండా ఊపి ప్రారంభించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వులో గైడ్లుగా పనిచేస్తున్న చెంచులకు సర్టిఫికెట్ కోర్సు ఉంటే మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని నాగర్‌కర్నూల్ అటవీ అధికారి రోహిత్ కొంతకాలం

- మిగతా 5లో...




హెచ్చరిక బోర్డును పక్కన పడేసిన కబ్జాదారులు..

గాజులరామారం సర్వే నెం.79/1 ప్రభుత్వ భూమిలో కూల్చివేతలు..

# గాజులరామారంలో...
# రెవెన్యూ కూల్చివేతలు

## సర్వే నెం.79/1 రాజీవ్ స్వగృహకి చెందిన స్థలం ఆక్రమణల తొలగింపు..

- జీవో ఎం.ఎస్. నెం.318 ప్రకారం 2009 ఫిబ్రవరి 26న కేటాయించిన ప్రభుత్వం..
- 16 ఏళ్ళ క్రితమే గజం రూ.6750 చొప్పున 29-16 ఎకరాలు స్వగృహకి విక్రయం..
- ఖాళీగా ఉన్న రాజీవ్ స్వగృహ స్థలంలో భూ కబ్జాదారుల రియల్ దందా..
- అక్రమార్కుల నుండి కొనుగోలు దారులు దర్జాగా శాశ్వత అక్రమ కట్టడాలు..
- స్థానికుల ఫిర్యాదుతో క్షేత్రస్థాయిలో పరిశీలించిన కుత్బుల్లాపూర్ రెవెన్యూ..
- కబ్జాలను గుర్తించి రెవెన్యూ, శనివారం రాజీవ్ స్వగృహ సమన్వయంతో చర్యలు..




పోలీసుల భద్రతతో రెవెన్యూ కూల్చివేతలు..

-2లో

ఇంతకు ముందు ఒకలెక్క..! ఇప్పుడు ఒకలెక్క అన్నట్టు రెవెన్యూ అధికారులు, అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించారు.. పదహారేళ్ళ క్రితమే ప్రత్యేక జీవోతో "రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ సంస్థకు" వివిధ ప్రాంతాల వారీగా..! ఓక్కో గ్రామంలో ఒక్కో విధంగా, ప్రభుత్వం కనీస ధర నిర్ణయించి, సర్వే నెంబర్ 79/1 ప్రభుత్వ భూమిలో మాత్రం, 29-16 ఎకరాలు కేటాయించింది.. అప్పటి నుండి అధికారుల అలసత్వమో..! కబ్జాదారుల సిఫార్సులకే అధికార యంత్రాంగం ప్రాధాన్యత కల్పించారో తెలియదు కానీ..! రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కి కేటాయించిన భూములు అక్కడక్కడా ఆక్రమణలకు గురై, అక్రమ నిర్మాణాలు చేపట్టారు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫిర్యాదులు పట్టించుకోక పోగా..! గల్లీ నేతల పెత్తనం పెట్రేగి పోయిన విషయం తెలిసిందే.. ఇప్పటికే రాజీవ్ స్వగృహకి కేటాయించిన, గాజులరామారం సర్వే నెంబర్ 354 ప్రభుత్వ భూమి 15-30 ఎకరాలు అత్యంత విలువైన భూమి, కబ్జాదారుల కబంద హస్తంలో ఉంది..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 3:**

- రోజు రోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రతలపై కలెక్టర్ సూచనలు..
- వాతావరణ మార్పుల ప్రభావంతో సాధారణ స్థాయికి మించి ఉష్ణోగ్రతలు నమోదు..
- ప్రజలు బయటకు వెళ్తే జాగ్రత్తలు వహించాలని సూచన..
- వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సలహా..
- ప్రధాన కూడళ్ళలో, పార్కుల వద్ద అధిక సంఖ్యలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి..



-3లో

# పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా..
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ నివారణ చర్యలకు ఆదేశాలు..

## మరో రూ.300 కోట్ల
# పెట్టుబడులు

### ముందుకొచ్చిన సిరా నెట్‌వర్క్, ఎల్‌సీజీసీ రెజల్యూట్ సంస్థలు

### మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశం



హైదరాబాద్ పెన్ పవర్ :రాష్ట్రంలో రూ.300 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు టెలికం ఉత్పత్తుల సంస్థలైన సిరా నెట్‌వర్క్ (తైవాన్), ఎల్‌సీజీసీ రెజల్యూట్ గ్రూప్ (తెలంగాణ) సంయుక్తంగా ముందుకు వచ్చాయి. ఈ సంస్థల ప్రతినిధులు శనివారం సచివాలయంలో ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమయ్యారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. పది ఎకరాల్లో ఏర్పాటు చేసే

-3లో




హెచ్చరిక బోర్డును పక్కన పడేసిన కబ్జాదారులు..

గాజులరామారం సర్వే నెం.79/1 ప్రభుత్వ భూమిలో కూల్చివేతలు..

## గాజులరామారంలో...

# రెవెన్యూ కూల్చివేతలు



పోలీసుల భద్రతతో రెవెన్యూ కూల్చివేతలు..

### సర్వే నెం.79/1 రాజీవ్ స్వగృహకి చెందిన స్థలం ఆక్రమణల తొలగింపు..

- జీవో ఎం.ఎస్. నెం.318 ప్రకారం 2009 ఫిబ్రవరి 26న కేటాయించిన ప్రభుత్వం..
- 16 ఏళ్ళ క్రితమే గజం రూ.6750 చొప్పున 29-16 ఎకరాలు స్వగృహకి విక్రయం..
- ఖాళీగా ఉన్న రాజీవ్ స్వగృహ స్థలంలో భూ కబ్జాదారుల రియల్ దందా..
- అక్రమార్కుల నుండి కొనుగోలు దారులు దర్జాగా శాశ్వత అక్రమ కట్టడాలు..
- స్థానికుల ఫిర్యాదుతో క్షేత్రస్థాయిలో పరిశీలించిన కుత్బుల్లాపూర్ రెవెన్యూ..
- కబ్జాలను గుర్తించి రెవెన్యూ, శనివారం రాజీవ్ స్వగృహ సమన్వయంతో చర్యలు..

ఇంతకు ముందు ఒకలెక్క..! ఇప్పుడు ఒకలెక్క అన్నట్టు రెవెన్యూ అధికారులు, అక్రమ నిర్మాణాలపై కొరడా ఝళిపించారు.. పదహారేళ్ళ క్రితమే ప్రత్యేక జీవోతో "రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ సంస్థకు" వివిధ ప్రాంతాల వారీగా..! ఒక్కో గ్రామంలో ఒక్కో విధంగా, ప్రభుత్వం కనీస ధర నిర్ణయించి, సర్వే నెంబర్ 79/1 ప్రభుత్వ భూమిలో మాత్రం, 29-16 ఎకరాలు కేటాయించింది.. అప్పటి నుండి అధికారుల అలసత్వమో..! కబ్జాదారుల సిఫార్సులకే అధికార యంత్రాంగం ప్రాధాన్యత కల్పించారో తెలియదు కానీ..! రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కి కేటాయించిన భూములు అక్కడక్కడా ఆక్రమణలకు గురై, అక్రమ నిర్మాణాలు చేపట్టారు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫిర్యాదులు పట్టించుకోక పోగా..! గల్లీ నేతల పెత్తనం పెట్రేగి పోయిన విషయం తెలిసిందే.. ఇప్పటికే రాజీవ్ స్వగృహకి కేటాయించిన, గాజులరామారం సర్వే నెంబర్ 354 ప్రభుత్వ భూమి 15-30 ఎకరాలు అత్యంత విలువైన భూమి, కబ్జాదారుల కబంధ హస్తంలో ఉంది..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 3:**

కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలపై, శనివారం కొరడా ఝళిపించారు.. గాజులరామారం సర్వే నెంబర్ 79/1 ప్రభుత్వ భూమిని ఆక్రమించి, శాశ్వత నిర్మాణాలను చేపడుతున్న వాటిని రాజీవ్ స్వగృహ సిబ్బంది, రెవెన్యూ అధికారుల సమన్వయంతో కూల్చివేతలు చేపట్టినట్లు కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున్ రావు తెలిపారు.. వివరాల్లోకి వెళ్ళితే.. 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కి, ప్రతిపాదనలు చేశారు.. దీంతో జిల్లా కలెక్టర్ 2008 సెప్టెంబర్ 27న సిసిఎల్ఏ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళగా.. జీవో ఎం.ఎస్ నెం.318. ప్రకారం స్థలం కేటాయింపుకు 2009 జనవరి 28న సీసీఎల్ఏ కమిషనర్ సిఫార్సులు చేశారు.. దీంతో 2009 ఫిబ్రవరి 26న, సర్వే నెంబర్ 79/1 ప్రభుత్వ భూమి నుండి 29-16 ఎకరాలు ప్రభుత్వం కేటాయించింది..

ఏదిఏమైనప్పటికీ విచ్చలవిడిగా కబ్జాలతో ప్రభుత్వ భూములు అంతరించి పోతున్నాయి.. రెవెన్యూ అధికారులు పారదర్శకతో, ఇదేవిధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుని ఉంటే..! గాజులరామారం సర్వే నెంబర్ 354, 11, 12, 13, 127 అండ్ 307, 342, 329 ప్రభుత్వ భూములు కూడా కాపాడే అవకాశం ఉండేది.. పలు శాఖల అధికారులు నాయకులే దేవుళ్ళుగా భావించారో ఏమోకాని, కబ్జాదారులకు వత్తాసుగా వ్యవహరించిన నేతల సిఫార్సులకు తలొగ్గి, చర్యల ఊసే లేకుండా పోయింది.. దాని పర్యవసానమే తదుపరి బాధ్యతలు చేపట్టిన అధికారులకు చర్యలు సవాలుగా మారుతున్నాయని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి..




కూల్చివేతలను అడ్డుకున్న కబ్జాదారులను పోలీసులు తీసుకెళ్తున్న దృశ్యం..


### హెచ్చరిక బోర్డు ఏర్పాటును అడ్డుకున్న కబ్జాదారులు..

కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం సర్వే నెంబర్ 79/1 ప్రభుత్వ భూమిలో రెవెన్యూ కూల్చివేతలు, హెచ్చరిక బోర్డు ఏర్పాటులో స్వల్ప వివాదం నెలకొంది.. రాజీవ్ స్వగృహ సిబ్బందితో పాటు రెవెన్యూ అధికారులు పోలీసు భద్రతతో కూల్చివేతలు చేపట్టారు.. ఒకవైపు రెవెన్యూ చర్యలు.. మరోవైపు రాజీవ్ స్వగృహ కార్పొరేషన్‌కి చెందిన సిబ్బంది, హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తుండగానే..! కబ్జాదారులు అడ్డుకుని బోర్డును దూరంగా విసిరి పడేశారు.. దీంతో స్వల్పంగా తోపులాటతో ఉద్రిక్తత నెలకొన్నట్టు సమాచారం.. వెంటనే పోలీసులు కబ్జాదారులను పక్కకు తీసుకెళ్ళారు.. అక్రమార్కులు కబ్జాస్థలంలో, చేపడుతున్న పిల్లర్‌లతో శాశ్వత నిర్మాణాలు రెవెన్యూ కూల్చివేసింది.. మళ్ళీ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున్ రావు తెలిపారు..









మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

## పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా..

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ నివారణ చర్యలకు ఆదేశాలు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 3:**
రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే సమయాల్లో నేరుగా సూర్య కిరణాలు తాకే స్థలాల్లో పని చేసే వారు జాగ్రత్తలు వహించాలని..! వడదెబ్బకు గురి కాకుండా నివారణ చర్యలు చేపట్టాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు..వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ హితవు పలికారు.. మధ్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్లాల్సి వచ్చినా తలకు టోపీ ధరించడం, తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేడిమి సమయాల్లో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు పెట్టుకోకూడదని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు.

### వృద్ధులు, చిన్నారుల విషయంలో జాగ్రత్తలు..

సాధారణ సమయాలకంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి కాటన్ వస్త్రాలను ధరించాలని కలెక్టర్ సూచించారు.. అదేవిధంగా త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ అన్నారు.. వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేసవి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు కూడళ్ల దగ్గర, పార్కుల వద్ద చలి వేంద్రాలు అధిక సంఖ్యలో ఏర్పాటు చేసి త్రాగు నీటిని, చలి వేంద్రాలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను యూ పి హెచ్ సి , పి హెచ్ సి కేంద్రాలకు ఏ ఎన్ ఎం, ఆశ వర్కర్లతో పంపిణి చేయించాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికీ శీతల పానీయాలు కాకుండా , మంచి నీళ్లు, ఓ ఆర్ ఎస్ కలిపిన నీళ్లు వెంటనే త్రాగించాలి, నీడ ప్రదేశాలలో ఉండేలా చూడాలన్నారు. ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉండే ప్రదేశాలలో నీడ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముగాజీవాలకు, పక్షులకు మంచినీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

- రోజు రోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రతలపై కలెక్టర్ సూచనలు..
- వాతావరణ మార్పుల ప్రభావంతో సాధారణ స్థాయికి మించి ఉష్ణోగ్రతలు నమోదు..
- ప్రజలు బయటకు వెళ్తే జాగ్రత్తలు వహించాలని సూచన..
- వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సలహా..
- ప్రధాన కూడళ్ళలో, పార్కుల వద్ద అధిక సంఖ్యలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి..

# మరో రూ.300 కోట్ల పెట్టుబడులు

- మొదటి పేజి తరువాయి
ఈ పరిశ్రమ ద్వారా 2500 మందికి ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ఇందులో 5జీ నెట్‌వర్క్, మల్టీలేయర్ నెట్‌వర్కింగ్ సొల్యూషన్స్, సర్వర్లు సంబంధిత ఉత్పత్తులు తయారవుతాయన్నారు. ఈ పెట్టుబడితో ఇండో– తైవాన్ మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ పరిశ్రమల్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్‌సిటీలో ఎలక్ట్రానిక్ సిటీ (ఈసిటీ)ని అభివృద్ధి చేయనున్నట్లు శ్రీధర్‌బాబు తెలిపారు. "పరిశ్రమల ఏర్పాటులో పారిశ్రామికవేత్తలకు ఇబ్బంది కలగకుండా సంబంధిత అధికారులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తాం. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకువచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలిస్తాం. వారి అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తాం" అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ సమావేశంలో టీజీఐఐసీ సీఈవో మధుసూదన్, టీఫైబర్ ఎండీ వేణుప్రసాద్, సిరానెట్‌వర్క్ ప్రతినిధులు చుయాన్, జాయ్‌భట్టాచార్య, డొగియాస్, ఎల్‌సీజీసీ రెజల్యూట్ గ్రూప్ నుంచి రణ్వీందర్‌సింగ్, గీతాంజలి సభర్వాల్ పాల్గొన్నారు.





పత్రికా స్వేచ్ఛ  దినోత్సవం పురస్కరించుకొని వాసవి క్లబ్ నిజాంపేట్, నల్లమల్లి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సామ్రాజ్యలక్ష్మి పలువురు జర్నలిస్టులను సన్మానించారు.. ఇందులో భాగంగా సీనియర్ పాత్రికేయుడు సుధీర్ మంకాలాను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.. సుధీర్ మంకాలకి గతంలోనూ ఉత్తమ జర్నలిస్టు అవార్డుతో పలు సంస్థలు సత్కరించారు.. ఈ సందర్భంగా సామ్రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులను సన్మానించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.. పెన్ పవర్ న్యూస్, నిజాంపేట్, మే 3:

# నీట్ పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన మేడ్చల్ జిల్లా కలెక్టర్..

## పరీక్షా కేంద్రాలు సులువుగా తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి..





- మేడ్చల్ జిల్లాలో నేడు నిర్వహిస్తున్న నీట్ పరీక్షా కేంద్రాలు కలెక్టర్ పరిశీలన..
- ప్రతి పరీక్షా హాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించన..
- అభ్యర్థుల హాల్ టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించి ఎగ్జామ్ సెంటర్లోకి పంపించాలి.
- అత్యవసర మెడికల్ కిట్లు, అంబులెన్స్ వాహనాలు అందుబాటులో ఉంచాలి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 3:** నీట్ పరీక్షా కేంద్రాలు అభ్యర్థులకు సులువుగా తెలిసేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు.. శనివారం కూకట్ పల్లిలోని జెఎన్ టియు కాలేజీలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ గౌతమ్ తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు సులువుగా తెలిసుకునేలా, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.. అదేవిధంగా ప్రతి పరీక్షా హాలులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.. పార్కింగ్‌ల వద్ద కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అభ్యర్థుల హాల్ టికెట్లను పరిశీలించి ఎగ్జామ్ సెంటర్‌లోకి అనుమతించాలని అన్నారు.. అత్యవసర మెడికల్ కిట్లు, అంబులెన్స్ వాహనాలు అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైన ఏర్పాట్లన్ని సజావుగా పూర్తి చేసారా అని కలెక్టరు అధికారులను అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్ టియు వైస్ ప్రిన్సిపల్ పద్మజ. అధికారులు, ఆర్డీవో శ్యాంప్రకాష్ పోలీసు అధికారులు, పరీక్షా కేంద్రాలకు డ్యూటీ మేజిస్ట్రేట్లుగా నియమించిన కూకట్ పల్లి, దుండిగల్, బాలానగర్, మూడుచింతలపల్లి, ఘట్కేసర్ , మల్కాజిగిరి తహాసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు..



# గోవాలో అమ్మవారి జాతర: శిర్గావ్ లోని లైరాయ్ తల్లి జాతర విశేషాలు ఇవే...!

**హైదరాబాద్ పెన్ పవర్:**గోవా.. కేవలం ప్రకృతి అందాలకే కాదు.. ఆధ్యాత్మికంగా కూడా ఎంతో విశిష్టమైనది. ఆ రాష్ట్రంలో ఎన్నో పవిత్ర దేవాలయాలున్నాయి. దేవాలయాల్లో జాతరలు .. ఉత్సవాలు.. జరుగుతుంటాయి. ఏడాదికొక్కసారి జరిగే ఉత్సవాలకు భక్తులు తరలివస్తుంటారు. ఆ దేవాలయం ఆచారం.. సంప్రదాయం ప్రకారం జాతరలు నిర్వహిస్తుంటారు. గోవా శ్రీలైరాయ్ ఆలయంలో జరిగే జాతరలో అపశృతి చోటు చేసుకుంది. తొక్కిసలాట కారణంగా కొంతమంది భక్తులు మరణించగా.. మరికొంత మంది గాయపడ్డారు.. గోవా శ్రీలైరాయ్? ఆలయ విశిష్టత .. అక్కడ జరిగే జాతర.. ఉత్సవాల ప్రాధాన్యత.. ప్రాముఖ్యత గురించి తెలుసుకుందాం.. గోవా శిర్గావ్?లోని శ్రీ లైరాయ్? ఆలయంలో ఉన్న లైరా దేవివి అమ్మవారి అవతారంగా భావించి పూజలు చేస్తారు. పార్వతి దేవి స్వరూపంగా భావించి గోవా జానపద కథలలోని ఏడుగురు సోదరి దేవతలలో ఒకరు. ఈ దేవాలయానికి గోవా .. మహారాష్ట్ర.. కర్నాటక ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు.

గోవాలోని శ్రీలైరాయ్ ఆలయంలో ఈ రోజు నుంచి వార్షిక జాతర మొదలైంది. లైరా దేవి ఆలయంలో ప్రతి ఏటా వైశాఖ శుద్ధ పంచమి రోజున జాతర వైభవంగా జరుగుతుంది. దీనికి పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. గోవా నలుమూలల నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తారు. ఈ ఆలయంలో దశాబ్దాలుగా ఒక ఆచారం ఉంది. ఈ ఆలయంలో జాతర జరిగే సమయంలో నిప్పుల మీద నడుస్తారు. హర్ హర్ మహాదేవ్ శంభో శంకర.. లైరై మాతా కీ జై అంటూ భక్తులు నినాదాలు చేస్తారు. వేలాది మంది భక్తుల ధోండ్? జాతర ప్రారంభమవుతుంది.

ఈ జాతర ఐదు రోజుల పాటు కొనసాగుతుంది. దీనిని శిర్గావ్ జాతర.. లైరాయ్ జాతర అని కూడా పిలుస్తారు. గోవా ప్రజలు జరుపుకునే ప్రధాన పండుగలలో ఇది ఒకటి. ఈ జాతరలో



బిచోలిమ్ లోని శిర్గావ్ గ్రామంలో లైరాయ్? దేవతను పూజిస్తారు. ఈ ఉత్సవాలకు 50 వేల మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు.

లైరాయ్ దేవతను గోవాలో హిందువులు పూజిస్తారు. గోవా ప్రజలు లైరా దేవతను సంతాన దేవతగా భావిస్తారు. కొత్తగా పెళ్లయిన దంపతులు ఈ అమ్మవారిని దర్శిచుకొనే సాంప్రదాయం ఉంది. సంతానం కోసం ఈ దేవాయలంలోని అమ్మవారిని పూజిస్తారు.

వైశాఖ శుద్ధ పంచమి రోజున జరిగే లైరాయ్? జాతరలో భక్తులు నిప్పులగుండంపై హరహరమహాదేవ... లైరాయ్? మాతకు జై అంటూ నినాదాలు చేస్తూ నడుస్తారు. అలా నడిచే భక్తులరు ధోండ్లు అంటారు. అలా నడిచే వారు మొదటిసారి నడుస్తుంటే పండుగకు ముందు ఐదు రోజులు ఉపవాస దీక్ష పాటించాలని.. మిగతా వారు మూడు రోజులు ఉపవాసం ఉండాలి. కొంతమంది నెలరోజుల పాటు కఠిన దీక్షను పాటిస్తారు. ఈ నెల రోజులు పాలు..పండ్లు మాత్రమే తీసుకుంటారు. బ్రహ్మచర్యాన్ని పాటిస్తూ.. నేలపైనే పడుకుంటారు. జాతర సమయంలో పవిత్ర స్నానం చేసి.. నిప్పులగుండంపై నడిచి దీక్షను విరమిస్తారు. గణపతి పూజ.. పుణ్యాహవచనం.. అమ్మవారిని ఆవాహన చేయడం.. మండపారాధన తరువాత అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తారు. సాయంత్రం చెరువుకు వెళ్లే దారిలో పూజారి కలశం తీసుకొని వెళతాడు. ఆ కలశంలో భక్తులు పిరమిడ్? రూపంలో ఉన్న సమిధలు ( హెూమానికి ఉపయోగించే పుల్లలు) వేస్తారు. ఆ తరువాత పూజారి అగ్ని దేవతను ఆవాహన చేస్తాడు. ఈ ప్రక్రియను హెూంఖాన్? అంటే పవిత్ర అగ్ని అంటారు. భక్తులు చెరువులో స్నానం చేసిన తరువాత హెూమ్? ఖాన్?చుట్టూ సంప్రదయ నృత్యాలు చేస్తారు. అందులోని సమిధలు పూర్తిగా నుశిమి అయ్యేంతవరకు భజనలు చేస్తారు. ఆ తరువాత ఈ నిప్పులను .. నిప్పుల గుండంగా తయారు చేసి వాటిపై నడుస్తారు.

దేవి లైరాయ్ పేరును జపిస్తూ భక్తులు బొగ్గుల గుండా పరిగెత్తుతారు. కొందరు మళ్లీ మళ్లీ నడుస్తారు. సూర్యోదయం సమీపిస్తున్నప్పుడు పండుగ ముగుస్తుంది. ఆ తరువాత భక్తులు మర్రిచెట్టుపై పూలదండలు వేసి ఇంటికి వెళతారు. గోవాలోని శ్రీ లరాయ్ దేవీ ఆలయం ధార్మిక జాతరలో ఈ ఏడాది ( 2025) జరిగిన తొక్కిసలాటలో ఏకంగా ఏడుగురు మృతి చెందారు. మరో 30 మంది గాయాలపాలయ్యారు. గోవా ఆసుపత్రిలో బాధితులకు చికిత్స అందిస్తున్నారు. తెల్లవారుజామున ఈ దుర్ఘటన జరిగింది. నార్త్ గోవా డిస్ట్రిక్ట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ పరామర్శించారు.

# హైదరాబాద్‌లో దారుణ ఘటన.. బాలుడిపై యువతి లైంగికదాడి

- నగరంలోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన
- 16 ఏళ్ల మైనర్ బాలుడిపై 28 ఏళ్ల యువతి పలుమార్లు లైంగికదాడి
- రోజురోజుకూ ఆమె వేధింపులు ఎక్కువ కావడంతో భరించలేక పేరెంట్స్‌కు చెప్పిన బాలుడు
- బాధితుడి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించడంతో వెలుగులోకి షాకింగ్ ఘటన



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్‌లో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. 16 ఏళ్ల మైనర్ బాలుడిపై 28 ఏళ్ల యువతి పలుమార్లు లైంగికదాడికి పాల్పడింది. నగరంలోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జూబ్లీహిల్స్ లో నివాసం ఉండే 28 ఏళ్ల ఓ యువతి... తన ఇంటి పక్కన ఉండే 16 ఏళ్ల బాలుడితో పరిచయం పెంచుకుంది. ఆ తర్వాత తన ఇంటికి పిలిచిన ఆమె బాలుడిని మాయమాటలు చెప్పి లోబరుచుకుంది. అలా పలుమార్లు తన ఇంట్లోనే మైనర్‌పై ఆమె లైంగికదాడికి పాల్పడింది. ఈ విషయం బయటకు చెబితే తనపై అత్యాచారం చేశావని చెబుతానంటూ బాలుడిని బెదిరించింది. దాంతో భయపడిపోయిన బాలుడు ఈ విషయం ఎవరికీ చెప్పలేదు. తాజాగా మరోసారి అతనిపై లైంగిక దాడికి పాల్పడిందామె. అలాగే అసభ్యకరమైన పనులు చేయాలంటూ బాలుడిని బలవంతం చేసింది. రోజురోజుకూ ఆమె వేధింపులు ఎక్కువ కావడంతో భరించలేకపోయిన మైనర్... తనపై గతకొంతకాలంగా యువతి చేస్తున్న దారుణాన్ని పేరెంట్స్‌కు చెప్పాడు. దాంతో బాలుడి తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. బాధిత బాలుడి పేరెంట్స్ ఫిర్యాదు మేరకు పోలీసులు యువతిపై పోక్సో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రకృతికి రక్షకులు గిరిజనులే గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

- మొదటి పేజి తరువాయి

క్రితం గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. గవర్నర్ చొరవతో అక్కడి 32 మంది చెంచు యువతీ యువకులు బెంగళూరులోని నేచరలిస్ట్ స్కూల్‌లో శిక్షణ పొందారు. వీరి శిక్షణ వ్యయానికి, పర్యావరణహిత ప్లేట్లను, కప్పులను తయారుచేసే యూనిట్ల ఖర్చుకు గవర్నర్ నిధుల నుంచి రూ.15 లక్షలు ఇచ్చారు. శిక్షణ పూర్తిచేసుకున్న యువత శనివారం గవర్నర్‌ను కలిశారు. కార్యక్రమంలో ఎం.దానకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నై నుంచి విమానంలో పహల్గాం టెర్రరిస్టుల ఎస్కేప్..? శ్రీలంకలో ఫ్లైట్‌లో సోదాలు




**హైదరాబాద్ పెన్ పవర్:**జమ్మూ కాశ్మీర్?లోని పహల్గాంలో దాడికి పాల్పడిన ఉగ్రవాదుల కోసం పోలీసులు, కేంద్ర పారా మిలటరీ బలగాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. ఈ క్రమంలో చెన్నై నుంచి శ్రీలంకకు వెళ్లిన ఓ శ్రీలంకన్ ఎయిర్‌లైన్స్ విమానంలో పహల్గాం దాడికి పాల్పడిన లష్కరే తోయిబా ఉగ్రవాదులు ఉన్నట్లు చెన్నై విమానాశ్రయ అధికారులకు శనివారం (మే 3) బెదిరింపు ఇమెయిల్ రావడం తీవ్ర కలకలం రేపింది. విమానంలో ఐదుగురు వెల్ ట్రైన్డ్ ఎల్ఈటీ టెర్రరిస్టులు ఉన్నారని.. ఇందులో ఎటువంటి అనుమానం లేదని మెయిల్?లో పేర్కొన్నారు. దీంతో చెన్నై విమానాశ్రయ అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. మెయిల్ వచ్చే సమయానికి విమానం చెన్నై నుంచి టేకాఫ్ అయ్యి శ్రీలంకకు వెళ్లడంతో ఈ విషయాన్ని అక్కడి అధికారులకు సమాచారం అందించారు చెన్నై ఎయిర్ పోర్టు అధికారులు. విమానంలో అనుమానిత ఉగ్రవాదులు ఉన్నారని.. విమానాన్ని వెంటనే క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కోరారు. చెన్నై అధికారుల సూచన మేరకు.. శ్రీలంక పోలీసులు కొలంబోలోని బండారునాయకే అంతర్జాతీయ విమానాశ్రయంలో ఫ్లైట్?లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరు లేరని అక్కడి అధికారులు నిర్ధారించారు. దీంతో ఇది నకిలీ మెయిల్ అని గుర్తించిన చెన్నై ఎయిర్ పోర్టు సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. విమానంలో టెర్రరిస్టులు ఉన్నట్లు ఎయిర్ పోర్టు అధికారులకు మెయిల్ పంపిన వ్యక్తి ఎవరనే దానిపై ఆరా తీస్తున్నారు. పహల్గాం టెర్రర్ ఎటాక్ తర్వాత భారత, పాక్ మధ్య విమాన సర్వీసులు నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఉగ్రవాదులు భారత్ నుంచి శ్రీలంక వెళ్లి అక్కడి నుంచి పాక్ వెళ్లేందుకు ప్లాన్ చేసుకున్నట్లు తెలుస్తోంది.

## తండ్రిహమాలీ..తల్లి కూలిపని.. కొడుకు సివిల్ జడ్జి అయ్యాడు




**హైదరాబాద్ పెన్ పవర్:**టాలెంట్‌కు కృషి, పట్టుదల తోడైతే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారు జగిత్యాల జిల్లాకు చెందిన యువకుడు. తండ్రి హమాలీ..తల్లి కూలిపని..వెంటాడుతున్న పేదరికం అయినా మొక్కవోని దీక్షతో చదివి జడ్జి అయ్యాడు. కనీసం భోజనం, రూం రెంట్ కట్టలేని పరిస్థితుల్లో కూడా ఈ యువకుడు కష్టపడి చదివి అనుకున్నది సాధించాడు. తల్లిదండ్రులు కలను సాకారం చేశాడు. వివరాల్లోకి వెళితే.. జగిత్యాల మండలం హస్నాబాద్ కు చెందిన పట్నం నరేష్ ఇటీవల ప్రకటించిన జూనియర్ సివిల్ జడ్జి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి సివిల్ జడ్జిగా నియమితులయ్యారు. నిరుపేద పుట్టిన నరేష్.. తండ్రి కనకయ్య హమాలి పని ,తల్లి యాదవ్వ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న క్రమంలో చదువుకోవడానికి, రూం రెంట్ కట్టేందుకు డబ్బులు లేని పరిస్థితులను ఎదుర్కొన్నాడు.

చేతిలో చిల్లి గవ్వ లేని పరిస్థితుల్లో ర్యాపిడో నడుపుతూ వచ్చిన దానితో చదువుకున్నాడు. మొక్కవోని దీక్షతో ఎల్?ఎల్?బీ పూర్తి చేసి జూనియర్ సివిల్ జడ్జి పరీక్షలు రాశాడు. ఫలితాల్లో విజయం సాధించాడు. నరేష్ సివిల్ జడ్జిగా ఎంపికవ్వడం పట్ల అతని కుటుంబ సభ్యులు, జగిత్యాల వాసులు హర్షవ్యక్తం చేశారు. నరేష్ కు అభినందనలు తెలిపారు.

## రంగనాయక సాగర్ రిజర్వాయర్‌లో ఒకే ఫ్యామిలీకి చెందిన నలుగురు మిస్సింగ్.. ఒకరు మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:**సిద్దిపేట జిల్లాలో విషాద ఘటన చోటు చేసుకుంది. చిన్నకోడూర్ మండలంలోని రంగనాయక సాగర్ రిజర్వాయర్?లో శనివారం (మే 3) నలుగురు గల్లంతయ్యారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహాయంతో గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రిజర్వాయర్?లో గల్లంతైన వారిలో ఇద్దరు సురక్షితంగా బయటపడగా.. ఒక యువతి మృతి చెందింది. యువతి డెడ్ బాడీ లభ్యం అయ్యింది.మరొకరి కోసం పోలీసులు గాలిస్తున్నారు. మృతురాలిని మిరాజ్?గా గుర్తించారు పోలీసులు. వరంగల్?కు రెండు కుటుంబాలు హైదరాబాద్?కు వెళ్తూ మార్గమధ్యలో రంగనాయక సాగర్ రిజర్వాయర్లో సరదాగా ఈత కొడుదామని ఆగారు. ఈ క్రమంలోనే ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తూ నలుగురు గల్లంతయ్యారు. ఘటన స్థలంలో పోలీసులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మైనర్లకు బండ్లు ఇస్తున్నారా..? బీ కేర్ ఫుల్ లేదంటే జైలుకే..!



**హైదరాబాద్ పెన్ పవర్:** మైనర్లు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఇటీవల ఇలాంటి ఘటనలు ఎక్కువగా వెలుగు చూస్తున్నాయి. డ్రైవింగ్ మీద ఉన్న పిచ్చితో చిన్నతనంలోనే వాహనాలు నడిపి ప్రమాదాల్లో వారి ప్రాణాలు కోల్పోవడమే కాకుండా అమాయక ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. దీంతో మైనర్ డ్రైవింగ్?పై పోలీసులు సీరియస్?గా దృష్టి సారించారు. ఈ క్రమంలోనే మైనర్లు డ్రైవింగ్ చేస్తూ చిక్కితే కఠిన చర్యలు తీసుకుంటున్నారు. డ్రైవింగ్ చేస్తూ దొరికిన మైనర్ల తల్లిదండ్రులకు తప్పనిసరిగా కౌన్సిలింగ్ ఇస్తున్నారు. అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ మైనర్లను జువైనల్ కోర్టులో హాజరుపరుస్తున్నారు. ఏడాది పాటు వాహనం లైసెన్స్ సీజ్ చేయడంతో పాటు భారీగా జరిమానా విధిస్తున్నారు. వాహనం నడుపుతూ దొరికిన మైనర్లకు 25 ఏళ్లు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ జారీ కాకుండా ఆదేశాలు జారీ చేస్తున్నారు. మైనర్ల తల్లిదండ్రులపైన కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారకులు కావొద్దని సూచించారు.

### మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరం: ఎస్పీ అఖిల్ మహాజన్

మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో వారం రోజుల పాటు స్పెషల్ మైనర్ డ్రైవింగ్ డ్రైవ్ నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా మైనర్లు నడిపిన 295 వాహనాలను సీజ్ చేశారు. మైనర్ డ్రైవింగ్ చేసిన వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇది ఫస్ట్ కావడంతో కౌన్సిలింగ్ ఇచ్చి విడిచిపెడుతున్నామని.. ఇక నుంచి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. మైనర్లు వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. 18 సంవత్సరాలు పై బడిన లైసెన్స్ లేని వారు లైసెన్స్ తీసుకోవాలని సూచించారు.

# బెంగళూరులోని ఐటీ ఉద్యోగులకు శుభవార్త..!!



**హైదరాబాద్ పెన్ పవర్:** రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోని దాదాపుగా అన్ని రాష్ట్రాల నుంచి ఇంజనీర్లు బెంగళూరులో జాబ్స్ చేస్తున్నారు. ఐటీ పరిశ్రమ విస్తరణతో ఇండియన్ సిలికాన్ వ్యాలీగా గుర్తింపు తెచ్చుకున్న బెంగళూరులోని టెక్కీలను చాలా కాలంగా పీడిస్తున్న అంశం ట్రాఫిక్. సరైన మెట్రో కనెక్టివిటీ లేకపోవటం కూడా చాలా మంది సొంత వాహనాలపై వెళ్లాల్సిన పరిస్థితిని కల్పిస్తోంది.

అయితే ప్రస్తుతం బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ టెక్కీలకు ఒక శుభవార్తను ప్రకటించింది. చాలా కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న మెట్రో ఎల్లో లైన్ మే 15 నుంచి అందుబాటులోకి రానున్నట్లు నమ్మ మెట్రో వెల్లడించింది. ఈ రూటు ఆర్వీ రోడ్ నుంచి బొమ్మసంద్ర వరకు ప్రయాణికులు సులువు చేయనుంది. అలాగే ఎలక్ట్రానిక్ సిటీ ప్రాంతంలో నివసించే లక్షల మంది ఐటీ ఉద్యోగులకు ఎల్లో లైన్ ప్రయాణ సౌకర్యాన్ని కల్పించనుంది.కొత్తగా మెట్రో ఎల్లో లైన్ రూటు అందుబాటులోకి రావటం వల్ల రోడ్లపై ట్రాఫిక్ సమస్య తగ్గటంతో పాటు ఉద్యోగులకు ప్రయాణ సమయం ఆదా అవుతుందని అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా విప్రో, ఇన్ఫోసిస్, హెచ్సీఎల్ వంటి దిగ్గజ టెక్ కంపెనీల ఆఫీసులు ఉన్న ఈ ప్రాంతంలో రద్దీ సమస్యలు తగ్గనున్నాయని అధికారులు చెబుతున్నారు. బొమ్మసంద్ర నుంచి ఎలక్ట్రానిక్ సిటీకి కేవలం 6 కిలోమీటర్ల దూరం ఉండటంతో మెట్రో కనెక్టివిటీ ద్వారా కేవలం కొన్ని నిమిషాల ప్రయాణంతోనే గమ్యస్థానానికి చేరుకోవచ్చని టెక్కీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికే ఫిబ్రవరి 14న చైనాలో తయారైన 6 కోచెస్ బెంగళూరుకు చేరుకున్నాయి. త్వరలోనే ఇలాంటివి మరో ఆరింటిని తీసుకురానున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ రూట్ స్టార్ట్ అయితే ప్రయాణికులు ఇండస్ట్రియల్ హబ్, రెసిడెన్షియల్ హబ్ మధ్య ప్రయాణం సుగమం అవుతుందని మెట్రో వర్గాలు చెబుతున్నాయి.

# గ్రేటర్ హైదరాబాద్ లో జీహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ పర్యటన

**హైదరాబాద్ పెన్ పవర్:** జీహెచ్ ఎంసి కమిషనర్ కర్ణన్ శనివారం నాడు చ శేరిలింగం పల్లి లోని మల్కం చెరువు, గచ్చిబౌలి నుండి కొండాపూర్ వరకు చేపట్టిన రెండో దశ శిల్పా లే ఔట్ ఫ్లై ఓవర్ పనులను పరిశీలించారు. హెచ్ సిటి ప్రాజెక్ట్ ద్వారా ఖజాగూడ చౌరస్తా వద్ద చేపట్టనున్న ఫ్లై ఓవర్ అండర్ పాస్ స్థల పరిశీలన చేసారు. మల్కం చెరువు లో శానిటేషన్, కుక్కల బెడద, పై కమిషనర్ కు వాకర్స్ పిర్యాదు చేసారు. వాకర్స్ కు ఇబ్బంది లేకుండా నిర్వాహకులు తో మాట్లాడి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశిం చారు. చెరువు లో స్టార్మ్ డ్రైన్ వాటర్ ఎక్కడ నుండి వస్తుందని అధికారులను అడిగారు. దుర్గం చెరువు నుండి , ఇళ్లనుండి స్టార్మ్ వాటర్ వస్తున్నట్లు కమిషనర్ కు అధికారులు వివరించారు. స్టార్మ్ వాటర్ చెరువులో రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. శిల్పా లే ఔట్ సెకండ్ లెవల్ ఫ్లై ఓవర్ పనులను పరిశీలించారు కమిషనర్. ఫ్లై ఓవర్ పనులను ఈ నెల చివరికి పూర్తి చేయాలని ఆదేశించారుర. భూసేకరణ పూర్తి చేస్తే సర్వీస్ రోడ్డు కూడా పూర్తవుతుందని కమిషనర్ ను ప్రాజెక్టు ఇంజనీర్లు తెలిపారు. భూసేకరణ పక్రియ పూర్తికి చర్యలు తీసుకోవాలని జోనల్ కమీషనర్ కు ఆదేశాలు ఇచ్చారు. కమిషనర్ వెంట జోనల్ కమీషనర్ బి హేమంత్ సహదేవ్ రావు, డి సి ప్రశాంతి, యస్ ఈ బాలాజీ, ప్రాజెక్టు ఈ ఈ నమ్యానాయకి, డి ఈ ఈ హరీష్ యు బి డీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నిస్సాన్ మెగా డిస్కౌంట్ ఆఫర్.. ఆ మోడల్ కారు ధర రూ.20 లక్షలు తగ్గింపు..

**హైదరాబాద్ పెన్ పవర్:** జర్మన్ ఆటో దిగ్గజం నిస్సాన్ ఇండియాలో కూడా తన వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కంపెనీ తన నిస్సాన్ ఎక్స్ ట్రెయిల్ మోడల్ ను 2024లో లాంచ్ చేసింది. అయితే ప్రస్తుతం ఈ ఎస్‌యూవీ దాదాపు రూ.20 లక్షల భారీ డిస్కౌంట్ రేటుకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడైంది.







ఈ మోడల్ కార్లను కంపెనీ దాదాపు 40 శాతం డిస్కౌంట్ రేటు వద్ద విక్రయానికి అందుబాటులో ఉండటం గమనార్హం. గత ఏడాది భారత మార్కెట్లోకి విడుదల చేయబడిన ఈ కారు ఏకంగా రూ.50 లక్షల ఎక్స్‌షోరూమ్ ధరకు విక్రయాలను ప్రారంభించారు. అయితే లాంచ్ నాటి నుంచి కేవలం 37 యూనిట్లను మాత్రమే డీలర్లకు కంపెనీ డెలివరీ చేసినట్లు సేల్స్ డేటా వెల్లడిస్తోంది. పూర్తిగా దిగుమతి చేసుకోబడిన ఈ కార్లు ప్రస్తుతం 150 వరకు దేశంలో విక్రయించటానికి నిస్సాన్ ప్రయత్నిస్తోంది.

%ూశ్రీంశీ =ముం% : బెంగళూరులోని ఐటీ ఉద్యోగులకు శుభవార్త..!!

నిస్సాన్ ఎక్స్ ట్రెయిల్ 4వ తరం మోడల్ ప్రపంచ వ్యాప్తంగా ఆటో లవర్స్ నుంచి మంచి ప్రజాధరణను పొందిందని నిస్సాన్ ఇండియా ప్రతినిధి వెల్లడించారు. ఇక కారు మోడల్ ఫీచర్లను పరిశీలిస్తే.. 1.5 లీటర్ల పెట్రోల్ ఇంజిన్తో మూడు సిలిండర్లు కలిగిన ఇంజిన్ 160 హార్స్ పవర్ కలిగి ఉంటుంది. ఇది టయోటా ఫార్చునర్, స్కోడా కొడియాక్, హుందాయ్ టుక్సన్ వంటి మోడళ్లకు పోటీగా మార్కెట్లోకి వచ్చింది. అయితే ఈ మోడల్ అనేక అధునాతన ఫీచర్లను కలిగి ఉండకపోవటం యూజర్లను ఆకట్టుకోలేకపోయిందని చెప్పుకోవచ్చు.

ఈ కారు ఫ్యాబ్రిక్ సీట్లను కలిగి ఉండటం, ఎలక్ట్రికల్ గా డ్రైవర్ సీట్లను అడ్జెస్ట్ చేసుకోవటానికి అవకాశం లేకపోవటం, ముందు సీటుకు వెంటిలేషన్, చిన్న టచ్ స్కీన్, పాత కాలం నాటి యూఐ, అడాస్ సిస్టమ్ లేకపోవటం వంటివి పోటీదారుల ముందు నిలబడలేకపోవటానికి కారణంగా నిలిచిందని ఆటో నిపుణులు చెబుతున్నారు. భారత మార్కెట్లోకి తీసుకొచ్చిన మోడల్ అనేక ముఖ్యమైన ఫీచర్లను కలిగి ఉండకపోవటం చాలా మందిని నిరాశకు గురిచేసింది.

ఎలాంటి జంజాటాలు లేకుండా కంఫర్టబుల్ సాఫ్ట్ రోడ్డర్ కోసం వెతుకున్న వారికి ఈ కారు బాగా నచ్చుతుందని ఆటో నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# పారిశుద్ధ కార్మికులకు ఎమ్మెల్యే బట్టలు పంపిణీ



**పెద్దపల్లి ప్రతినిధి: పెన్ పవర్:** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు, ఈ.ఎస్.ఐ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ మే డే రోజు నిర్వహించాల్సిన ఈ కార్యక్రమం, అనివార్య కారణాలవల్ల ఈ రోజు అందించి నట్లు తెలిపారు. మేడే అంటే కార్మికులు హక్కుల కోసం పోరాడి సాధించుకున్న రోజని అన్నారు. పారిశుధ్య కార్మికులు కష్టపడి పని చేస్తున్నారని, వారి పని విధానాన్ని మెరుగుపరుచు కొని, విధులు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్లాస్టిక్ కవర్లను, చెత్తను కొందరు పట్టణ ప్రజలు డ్రైనేజీలో, వ్యాపారులు రోడ్లపై వేస్తున్నారని దీనివల్ల పారిశుధ్య కార్మికులకు ఇబ్బంది అవుతుందని, వారు చేసే పని మనం కూడా చేస్తే వారి కష్టం విలువ తెలుస్తుందని పేర్కొన్నారు. మన పరిసర ప్రాంతాలను మనమే పరిశుభ్ర పరుచుకుంటూ చెత్తను డబ్బాలలో వేసి, మీ వద్దకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి అందజేసి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. పెద్దపల్లి పట్టణంలో 25 కోట్ల 60 లక్షల రూపాయల

అమృత్- 2 నిధులతో రెండు వాటర్ ట్యాంకులతో పాటు, పైప్ లైన్ల నిర్మాణం ద్వారా చివరి ప్రాంత ప్రజలకు ఈ నల్లా కనెక్షన్లు ఇచ్చే పనులు జరుగుతున్నాయని తెలిపారు. పట్టణంలో వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా వాటర్ మేనేజ్మెంట్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. అర్హుల జాబితాలో పేరు ఉండి, ఇంటి స్థలం ఉన్న పారిశుధ్య కార్మికులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులు సాధించేది ఐ ఎన్ టి యు సి మాత్రమే.

## ఆర్ జి త్రీ- వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**సింగరేణి కార్మికుల హక్కులు సాధించేది కేవలం ఐ ఎన్ టి యు సి మాత్రమే అని ఆర్.జి.3 ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి అన్నారు. శనివారంఆర్జీ 3 ఏరియా లోనీ అన్ని మైన్ మరియు డిపార్ట్మెంట్ లలో పిట్ సెక్రెటరీ ల ఆధ్వర్యంలో జెండాలు ఆవిష్కరించి ఘనంగా ఐ ఎన్ టి యు సి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరపడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి పాల్గొనీ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో కార్మికుల సంక్షేమ విషయంలో రాజీలేని పోరాటం చేస్తుందని వచ్చే ఏడాది లోపు సింగరేణి కార్మికులకు పెర్క్ మీద ఇన్ కమ్ టాక్స్ మాఫీ చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.సింగరేణి లో ఉన్న 25 వేల కాంట్రాక్టు కార్మికులకు దేశంలో ఎక్కడ లేని విధంగా 5000 రూపాయల లాభాల వాటా ఇచ్చామని. అలాగే పెండింగ్ లో ఉన్న అనేక సమస్యలు పరిష్కరిస్తామని , అన్నారు అలాగే పెండింగ్ లో ఉన్న అనేక సమస్యలు పరిష్కరిస్తామని గత వారం సింగరేణి మరియు కార్మికుల భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇందన శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క ను కలిసి కేంద్రం నిర్వహించే బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనాలని, విజ్ఞప్తి చేస్తామని. ఆయన అన్నారు.సింగరేణి సంస్థ తోపాటు కార్మికుల సంక్షేమానికి పోరాటం చెయటం జరుగుతుందని అయిన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మైన్ మరియు డిపార్ట్మెంట్ పిట్ సెక్రటరీ లు,అన్ని మైన్ కమిటి నాయకులు , ఐఎన్ టియుసి నాయకులు,కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేరువేరుగా జరిగిన కార్యక్రమాల్లో గడ్డం తిరుపతి, యాదవ్ వెంకటస్వామి, మంత్రి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ - తెలంగాణ బార్డర్ లో పోలీసుల ఆంక్షలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ నుంచి తెలంగాణ కు ధాన్యం రాకుండా నల్గొండ జిల్లా పోలీసులు అడ్డుకుంటున్నారు. వాడపల్లి బార్డర్ చెక్ పోస్ట్ వద్ద ధాన్యం లోడ్ తో వస్తున్న ఏడు లారీలు సీజ్ చేసారు. ఏపీ దళారులపై కేసు నమోదు చేసారు. ప్రభుత్వం అందిస్తున్న బోనస్ కాజేసేందుకు ధాన్యం అక్రమ రవాణాకు కేటుగాళ్లు తెరలేపారు. ఇతర రాష్ట్రాల ధాన్యం తెలంగాణలో విక్రయించేందుకు అనుమతి లేదనీ కేసులు నమోదు చేస్తున్నారు. ఏపీ - తెలంగాణ సరిహద్దులైన కోదాడ,వాడపల్లి,నాగార్జునసాగర్ వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసారు. ధాన్యం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామంటూ పోలీసులు హెచ్చరించారు.

# సూసైడ్ బాంబ్ ఇవ్వండి.. పాక్‌పై యుద్ధానికి వెళ్తా : కర్ణాటక మంత్రి

**హైదరాబాద్ పెన్ పవర్:**పెహల్‌గామ్ ఉగ్రదాడితో పొరుగుదేశం పాకిస్థాన్‌పై భారతీయులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. దాడికి ప్రతీకారం తీర్చుకోవాలంటూ కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకు చెందిన ఓ మంత్రి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఆత్మాహుతికి బాంబు ఇస్తే పాక్‌పై పోరాటానికి తాను సిద్ధమేనని ఆయన వ్యాఖ్యానించారు. కర్ణాటక గృహ నిర్మాణ, మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి బీజే జమీర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. పాకిస్థాన్ ఎప్పటికీ భారత్‌కు శత్రుదేశమే అని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తనకు అనుమతిస్తే పాక్‌తో యుద్ధానికి వెళ్లడానికి తాను సిద్ధంగా ఉన్నానని వ్యాఖ్యానించారు. 'మేం భారతీయులం, మేం హిందుస్థానీయులం. పాకిస్థాన్ మాతో ఎప్పుడూ సంబంధాలు పెట్టుకోలేదు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించిన అరకు పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:** అరకులోయ లో అరకు సీఐ ఎల్ .హిమగిరి అరకు ఎస్సై జి .గోపాల్ రావు రోడ్డు రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు, అరకు లోయ ఎమ్మార్వో .ప్రసాద్ పంచాయితీ రాజ్ డిపార్ట్మెంట్ రోడ్డు హైవే ,ఆర్ఎంబి అధికారులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా సీఐ హిమగిరీ మాట్లాడుతూ వాహనదారులు అందరూ మోటార్ వెహికల్స్ రూల్స్ (%వీఎ%)ను పాటించాలని, ఘాట్ రోడ్డు లో జాగ్రత్తగా ఉండాలని, పరిమితికి మించి వాహనదరులను వాహనంలో ఎక్కించకూడదని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలియజేశారు,

ఈ సందర్భంగా మోటార్ ఆటో యూనియన్ అధికారులకు కొన్ని సమస్యలు తీసుకొని వచ్చారు, ఆ యొక్క సమస్యలు అన్నిటికీ వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చినారు, ఈ యొక్క సదస్సులో మోటర్ ఆటో యూనియన్ వాహన దారులు తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ ను రెండవ రాజధానిగా చేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ ను దేశ రెండో రాజధాని చేయడం అనే అంశంపై హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దక్షిణాది జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ గాలి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర మేధావుల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చలసాని శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... హైదరాబాద్ దేశానికి రెండో రాజధానిగా అన్ని విధాల అనుకూలమైనదని వెల్లడించారు.. హైదరాబాద్ సర్వతో ముఖాభివృద్ధి చెందాలంటే హైదరాబాదును రెండో రాజధానిగా చేయాలని విజ్ఞప్తి చేశారు.. ఈ సమావేశంలో దక్షిణాది నాయకులు మేధావులు పాల్గొన్నారు......

## 5న కేఆర్ఎంబీ త్రీమెంబర్ కమిటీ సమావేశం

**హైదరాబాద్ పెన్ పవర్:** నాగార్జునసాగర్, శ్రీశైలం డ్యామ్‌లపై ఆధారపడినవారు తాగునీటి ఎద్దడిని ఎదుర్కోనున్నారు. రెండింటిలో కలిపి ప్రస్తుతం నికరంగా 15 టీఎంసీల నీరే అందుబాటులో ఉండగా, అవసరాలు మాత్రం దాదాపు 25 టీఎంసీలకుపైనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న జలాల పంపిణీ కోసం సోమవారం త్రీమెంబర్ కమిటీ సమావేశం నిర్వహించాలని కేఆర్ఎంబీ నిర్ణయించింది. ఈ మేరకు ఇరు రాష్ట్రాలకు లేఖ రాసింది.

## పేదల స్థలాలు ధనవంతునికి ధారధత్తం

**హైదరాబాద్ పెన్ పవర్:**2004లో ఇచ్చిన ఇంటి స్థలాలను సిరివెళ్ల తాసిల్దార్ రద్దుచేసి వందల కోట్ల అధిపతికి స్వాధీనం చేస్తున్నట్టు సమాచారం సిరివెళ్ల మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామ పరిధిలో గల ఒక సర్వే నెంబర్ లో 2004లో అప్పటి ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసింది గ్రామానికి దూరంగా స్థలాలు ఇవ్వడంతో కొందరు నివాసాలు ఏర్పాటు చేసుకోలేకపోయారు నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారికి అనుకూలంగా ఉన్నటువంటి ఆ ప్రభుత్వ స్థలాలు రద్దుచేసి ప్రముఖ కాంట్రాక్టర్ వ్యాపారవేత్త ధనవంతులు అయినటువంటి వ్యక్తికి ధారధత్తం చేసినట్లు ఇటీవల మార్చుతున్న రికార్డులు స్పష్టం చేస్తున్నాయి బోయలకుంట్ల వీఆర్వో మరొక పక్క గ్రామ విఆర్ఓ సిరివెళ్ల తాసిల్దార్ కలిసి ఈ తత్సాంగం జరిపినట్లు రెవెన్యూ రికార్డుల మార్పు చేర్పుల కోసం వస్తున్న అర్జీలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రభుత్వ పేదల ఇళ్ల పట్టాలను రద్దుపరిచి ధనవంతునికి దార రత్తం చేసిన సందర్భంగా సుమారు పెద్ద మొత్తంలో సిరివెళ్ల తాసిల్దార్ కార్యాలయంలో ముగ్గురు వాటాలుగా పంచుకున్నట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తూ చర్చించుకుంటున్నారు

# పాకిస్తాన్‌ను భారీ దెబ్బ కొట్టిన భారత్..

**హైదరాబాద్ పెన్ పవర్:**
పహల్గామ్ ఉగ్రవాద దాడి తరువాత భారత ప్రభుత్వం పాకిస్తాన్ కు వ్యతిరేకంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో దాయాది పాక్ నడ్డి విరిచేదుకు మరో కీలక నిర్ణయం తీసుకుంది. పాకిస్తాన్ నుంచి అన్ని దిగుమతులను భారత ప్రభుత్వం నిషేధించింది. జాతీయ భద్రత, పబ్లిక్ పాలసీ దృష్ట్యా తాము ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్రం స్పష్టం చేసింది. దాంతో ఇకనుంచి పాకిస్తాన్ నుంచి భారత్ ఎలాంటి ఉత్పత్తులనుదిగుమతి చేసుకోదు. ఒకవేళ ఏదైనా ఉత్పత్తులను దిగుమతి చేసుకోవాలంటే మాత్రం కచ్చితంగా భారత ప్రభుత్వం అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది. "పాకిస్తాన్‌లో లభించే లేదా తయారయ్యే అన్ని వస్తువులపైనిషేధం విధిస్తున్నాం. ఇకనుంచి పాకిస్తాన్ నుంచి భారత్ ఎలాంటి ఉత్పత్తులను దిగుమతి చేసుకోదు. ప్రత్యక్షంగా, పరోక్షంగానూ పాక్ నుంచి ఎలాంటి వస్తువులు భారత్ దిగుమతి చేసుకోదు. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు పాక్ వస్తువులపై నిషేధం తక్షణమే అమలులోకి రానుంది. ఉగ్రదాడి ఉద్రికత్తల పరిస్థితుల్లో జాతీయ భద్రత, పబ్లిక్ పాలసీ దృష్ట్యా పాక్ నుంచి ఏ వస్తువులు మన దేశం దిగుమతి చేసుకోకుండా నిషేధం అమల్లోకివస్తుంది. ఈ నిషేధం నుంచి ఏమైనా మినహాయింపులు కావాలంటే భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి" అని వాణిజ్య మంత్రిత్వ శాఖ తాజా నోటిఫికేషన్‌లో పేర్కొంది.పహల్గాంలో ఉగ్రదాడి తర్వాతభారత్, పాకిస్తాన్ మధ్య ఏకైక రోడ్డు, వాణిజ్య మార్గం అయిన వాఘా-అట్టారీ సరిహద్దు ఇప్పటికే మూసివేశారు. పాకిస్తాన్ నౌకలు భారత ఓడరేవులలో నిలపడాన్ని సైతం కేంద్ర ప్రభుత్వం ఇదివరకే నిషేధించింది. దాంతో పాక్ నుంచి ఏ విధంగానూ భారత్‌కు ఎగమతులు జరగకుండా చూడాలని కేంద్రం మాస్టర్ స్ట్రోక్ ఇచ్చింది. దాంతో వాణిజ్యం జరగక పాకిస్తాన్ పరిస్థితి మరింత దిగజారనుంది. పాకిస్తాన్ నుండి భారత్ దిగుమతుల్లోప్రధానంగా పండ్లు, నూనెగింజలు, ఔషధ ఉత్పత్తులు, రాక్ సాల్ట్, కొన్ని రకాల డ్రై ఫ్రూట్స్ ఉన్నాయి. 2019



పుల్వామా దాడి తర్వాత భారతదేశం పాకిస్తాన్ ఉత్పత్తులపై 200 శాతం టారిఫ్ విధించడంతో పాక్ నుంచిదిగుమతులు తగ్గాయి. 2024-25లో మొత్తం దిగుమతుల్లో పాక్ నుంచి 0.0001 శాతం కంటే తక్కువగా ఉన్నాయని నివేదికలు వెల్లడించాయి. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు అంతర్జాతీయసంస్థల నుంచి సైతం ఎలాంటి రుణాలు రాకుండా చేయాలని భావిస్తోంది భారత ప్రభుత్వం.పాక్ నుంచి దిగుమతులపై పూర్తి స్థాయిలో భారత్ నిషేధం విధించడం ఆ దేశానికి ఆర్థికంగా భారీ నష్టమే. 2023-24లోభారతదేశం, పాకిస్తాన్ మధ్య రూ. 3,886.53 కోట్ల బిజినెస్ జరిగింది. గత 5 సంవత్సరాలలో ఇదే అత్యధికం. పుల్వామా దాడి తర్వాత పాకిస్తాన్ వస్తువులపై కేంద్రం 200 శాతం విధించడంతో పాక్ వాణిజ్యంతీవ్రంగా దెబ్బతింది.ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలోని బైసరన్ లోయలో మైదానంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో నేపాల్ పర్యాటకుడు సహా 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో పాక్ ఆర్థికమూలాలను దెబ్బకొట్టేలా భారత్ నిర్ణయాలు తీసుకుంటోంది. భారత్ నుంచి వారికి ఎలాంటి సాయం అందకుండా ఒక్కో విభాగంలో చర్యలు తీసుకుంటూ అష్టదిగ్బంధం చేస్తోంది.

ఇండియా ఉపవాసం, ఆయుర్వేద ప్రయోజనాల కోసం ఉపయోగించే రాక్ సాల్ట్ (రాతి ఉప్పు) వాస్తవానికి పాకిస్తాన్‌లోని ఖేవ్రా గనుల నుండి వస్తుంది. దీనిని హిమాలయన్ రాక్ సాల్ట్ అని కూడా పిలుస్తారు.భారతదేశానికి భారీ పరిమాణంలో దిగుమతి చేసుకునే అత్యంత ప్రముఖమైన పాకిస్తాన్ ఉత్పత్తులలో ఇది ఒకటి. డ్రై ఫ్రూట్స్‌పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్, పెషావర్ ప్రాంతాల నుండి బాదం, వాల్‌నట్, ఎండుద్రాక్ష, అంజూర వంటి డ్రై ఫ్రూట్స్ ఇండియా దిగుమతి చేసుకుంటుంది. ముఖ్యంగా పండుగలు, శీతాకాలాలలో వాటి డిమాండ్ ఎక్కువ.

పెషావరి చప్పల్ మన్నిక, సాంప్రదాయ రూపకల్పనకు ప్రసిద్ధి చెందిన పెషావరి చప్పల్(చెప్పులు) ఉత్తర భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో ముఖ్యంగా ప్రజాదరణ పొందాయి. ఇవి ముఖ్యంగా పురుషుల సాంప్రదాయ దుస్తులలో ఒకభాగంగా ధరిస్తారు.లాహోరి కుర్తాలు, దుస్తులులాహెూర్ ప్రసిద్ధ ఎంబ్రాయిడరీ డిజైన్లతో కూడిన కుర్తాలు, సల్వార్-సూట్లు, ఇతర వస్త్రాలు భారతదేశంలో ప్రజాదరణ పొందాయి. అనేక ఫ్యాషన్ బ్రాండ్లు ఈ కుర్తాలను ప్రత్యేకమైన డిజైన్లుగా ప్రచారం చేసేవి. వీటిని కూడాపాకిస్థాన్ ఎక్కువగా ఇండిమాకు ఎగుమతి చేస్తుంది

# సూసైడ్ బాంబర్ గా మారుతా

**హైదరాబాద్ పెన్ పవర్:**స్తాన్ ఆర్మీ పహల్గాం ఉగ్రదాడి తరువాత సైతం నియంత్రణ రేఖ వద్ద, అంతర్జాతీయ సరిహద్దు వద్ద ప్రతిరోజూ కాల్పులకు తెగబడుతోంది. ఈ క్రమంలో కర్ణాటక గృహనిర్మాణ, మైనారిటీ శాఖమంత్రి బి.జెడ్ జమీర్ అహ్మద్‌ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రం తనకు ఆత్మాహుతి బాంబు ఇస్తే పాకిస్తాన్ పైకి యుద్ధానికి వెళ్లి పేల్చేస్తా అన్నారు. పాకిస్తాన్ తో నేరుగా యుద్ధం చేయడానికి వెళ్తానని చెప్పడంతో పాటు భారత ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తనకు ఆత్మాహుతి బాంబు ఇవ్వాలని మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కర్ణాటక మంత్రి జమీర్ అహ్మద్‌ఖాన్ శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పొరుదేశం పాకిస్తాన్ ఎల్లప్పుడూ మన దేశానికి శత్రువు అని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హెూంమంత్రి అమిత్ షా అనుమతిస్తే యుద్ధ భూమిలోదిగేందుకు తాను సిద్ధంగా ఉన్నానని" అన్నారు.మనమందరం భారతీయులం, అందులోనూ హిందుస్థానీయులం. పాకిస్తాన్‌కు మనతో ఎలాంటి సంబంధాలు లేవు. పాకిస్తాన్ ఎల్లప్పుడూ మనల్ని శత్రువుగా చూస్తుంది.

శత్రువు... మోడీ, అమిత్ షా మరియు కేంద్ర ప్రభుత్వం నన్ను అనుమతిస్తే, నేను పాకిస్తాన్‌కు యుద్ధానికి వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నాను" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, అమిత్ షాలను తనకుసూసైడ్ బాంబు ఇవ్వాలని కోరడం సంచలనంగా మారింది. అంతకుముందు, జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం బైసరన్ లోయలో జరిగిన ఉగ్రవాద దాడిని జమీర్ అహ్మద్ ఖాన్ తీవ్రంగా ఖండించారు. ఈ ఉగ్రదాడినిఅమాయక పౌరులపై జరిగిన "హేయమైన, దారుణమైన చర్య"గా ఆయన అభివర్ణించారు. ప్రతి భారతీయుడు ఈ సమయంలో ఏకం కావాలని, దేశం కోసం నిలబడాలని.. జాతీయ భద్రతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంకఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఏప్రిల్ 22న జమ్మూకాశ్మీర్ చరిత్రలో అతిపెద్ద ఉగ్రదాడుల్లో ఒకటి జరిగింది.

పహల్గాంలోని బైసరన్ లోయలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోగా,మరికొందరు గాయపడ్డారు. లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ దాడికి పాల్పడింది తామేనని ప్రకటక చేసింది. మొదట ఉగ్రవాదులు చెట్లు, కొండల మధ్య నుంచి వచ్చి మైదానంలోకనిపించిన టూరిస్టులను చుట్టుముట్టారు. వారందర్నీ ఒకచోట పోగు చేసి.. అనంతరం కలిమా పఠించాలని పరీక్షించారు. ఎవరైతే కలిమా పఠించలేదో వారిని, ముస్లింలు కాదనుకుంటా అంటూ తుపాకులతో అతి సమీపంనుంచి కాల్పులు జరపగా 26 మంది చనిపోయారు